
సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం ׀ 26 ׀ జనవరి ׀ 2024



సోమశిలలో 27.378 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో గురువారం సాయంత్రానికి 27.738 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 1,850 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.64,300
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,774
3 శాతం జీఎస్టీతో..	రూ.5,947
సవర (8 గ్రా)	రూ.47,576

వాతావరణం

గరిష్టం/కనిష్టం 31.3 /23.2

గురువారం గాలిలో తేమ 67 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. శుక్రవారం ఎలాంటి మార్పులు ఉండబోవని వాతావరణశాఖ తెలిపింది.

న్యూస్‌రీల్

పారిశ్రామిక ప్రగతితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

- వీఎస్‌యూ వీసీ సుందరవల్లి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వైస్ చాన్సలర్ సుందరవల్లి

వెంకటాచలం: పారిశ్రామిక ప్రగతితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని వీఎస్‌యూ వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరు వద్దనున్న వీఎస్‌యూలో గురువారం 'డెవలప్‌మెంట్ డైలాగ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్–ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు వేసే వారిని ప్రోత్సహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషితో ఏర్పాటైన వీఎస్‌యూ అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ వైస్ చాన్సలర్ కేసీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్‌కుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల కేంద్రంగా శ్రీసిటీ

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



పరిశ్రమను పరిశీలిస్తున్న ఎంపీ వేమిరెడ్డి

శ్రీసిటీ (వరదయ్యపాళెం): అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల కేంద్రంగా శ్రీసిటీ విస్తరిస్తోందని రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన సతీమణి టీటీడీ స్థానిక సలహా కమిటీ (ఉత్తర భారతదేశం) చైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డితో కలిసి శ్రీసిటీని సందర్శించారు. వీరికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు భారీ ఉపాధి అవకాశాలతోపాటు అభివృద్ధిపరంగా అనూహ్య మార్పు తెచ్చిన శ్రీసిటీ ప్రగతిని ప్రశంసించారు. ప్రముఖ వ్యాపార నగరంగా విస్తరిస్తున్న శ్రీసిటీ సమీపంలో విద్యా వసతులు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్న శ్రీసిటీ వారి అభ్యర్థనకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అనంతరం వారు హంటర్ డగ్లస్ పరిశ్రమను సందర్శించి అక్కడి ఉత్పత్తులను పరిశీలించారు.

పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి



పాఠశాలలో వసతులను పరిశీలిస్తున్న దేవానంద్‌రెడ్డి

నెల్లూరు(టౌన్): మార్చి నెలలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఇ.దేవానంద్‌రెడ్డి సూచించారు. గురువారం నగరంలోని ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యేషన్ సెంటర్ అయిన దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాలపై మాట్లాడారు. డైరెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

ఆత్మకూరు : కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందించే ఉపకార వేతనాల కోసం నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా బీడీ కార్మికుల పిల్లలు 2023–24 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు బీడీ కార్మికుల సంక్షేమ వైద్యశాల డాక్టర్ ఎస్.రూపేష్ గురువారం తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 040–29561297 ఫోన్‌నంబర్‌లో, ఆత్మకూరులోని కార్మికశాఖ ఆస్పత్రిలో సంప్రదించవచ్చని తెలిపారు.

పోర్టుపై రాజకీయమా !

దినదినాభివృద్ధి చెందుతున్న కృష్ణపట్నం పోర్టుపై టీడీపీ నేత సోమిరెడ్డి దుష్ప్రచారానికి తెర తీశారు. పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలిపోతుందంటూ ప్రచారం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే సోమిరెడ్డి ఇలాంటి చర్యలకు తెగబడ్డారని తెలుస్తోంది. ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న, వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పోర్టుపై పచ్చనేతలు దుష్ప్రచారానికి దిగడంపై స్థానికులు మండిపడుతున్నారు.

కృష్ణపట్నం పోర్టుకు కంటైనర్ టెర్మినల్ ఆభరణం

- నాలుగేళ్లలో పెరిగిన కార్గో ఆదాయం
- రోజురోజుకూ పెరుగుతున్న ఎగుమతులు, దిగుమతులు
- టెర్మినల్ తరలిపోతుందంటూ పచ్చనేతల దుష్ప్రచారం
- మండిపడుతున్న స్థానికులు



కంటైనర్ల లోడుతో ఉన్న నౌక (ఫైల్)

సాక్షి ప్రతినిధి, నెల్లూరు/ముత్తుకూరు : జిల్లాకు, తూర్పు తీరానికి కృష్ణపట్నం పోర్టు మణిహారం లాంటిది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఈ పోర్టు పురుడుపోసుకుంది. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేశారు. పోర్టు అభివృద్ధిలో భాగంగా 2011లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన క్రేన్‌లతో కంటైనర్ టెర్మినల్ ఏర్పాటై నవశకం మొదలైంది. అనతికాలంలోనే 2011–14లో కంటైనర్ టెర్మినల్ ద్వారా సుమారు 2 లక్షల కంటైనర్ల ద్వారా వివిధ రకాల సరుకుల ఎగుమతులు, దిగుమతులు జరిగాయి. అలాగే పోర్టు దినదినాభివృద్ధి చెందుతూ రూ.కోట్లలో ఆదాయం వచ్చింది. దేశంలోని కోల్‌కతా, విశాఖ పోర్టుల నుంచే కాకుండా కృష్ణపట్నం పోర్టు నుంచి కూడా ప్రముఖ సంస్థలకు చెందిన కంటైనర్లు బంగ్లాదేశ్, యూరప్, గల్ఫ్ దేశాలకే కాక ఆసియా ఖండంలోని ప్రముఖ దేశాలకు సోలార్ ప్యానెల్స్, ఆటోమొబైల్స్, మోటార్లు, న్యూస్‌ప్రింట్, ఫర్నిచర్, ఆహార పదార్థాలు, యంత్రాలు, సిరమిక్, ఫ్యాబ్రిక్, నిర్మాణ రంగానికి చెందిన వస్తువుల ఎగుమతులు, దిగుమతులు జరిగాయి. తద్వారా ప్రభుత్వానికి రూ.కోట్లలో ఆదాయం లభించింది. ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న, వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పోర్టుపై పచ్చనేతలు దుష్ప్రచారానికి దిగడంపై స్థానికులు మండిపడుతున్నారు.

పోర్టుపై రాజకీయ దుమారం

సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేని పచ్చ అద్దె బ్యాచ్ అదే నియోజకవర్గంలో ఉన్న కృష్ణపట్నం పోర్టుపై దుష్ప్రచారానికి దిగింది. టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిగజారి పోర్టు అభివృద్ధిపై అద్దె బ్యాచ్‌తో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. కంటైనర్లు ఎన్నూరు, గంగవరం పోర్టుల బాట పడతాయని, తద్వారా కార్మికులు రోడ్డున పడతారంటూ కొందరితో దుష్ప్రచారం చేయించారు. దీనికి అదానీ కృష్ణపట్నం పోర్టు నిర్వాహకులు స్పందిస్తూ వ్యాపారం అభివృద్ధి చెందుతున్న దశలో మార్కెట్ ట్రెండును బట్టి కంటైనర్ల లావాదేవీలు పోర్టులోనే కొనసాగిస్తామని వివరణ ఇచ్చారు. ఉద్యోగులను తొలగించడం, తగ్గించడం జరగదని స్పష్టం చేశారు. అయినప్పటికీ టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తుండడంతో ప్రజలు నవ్వుతున్నారు.

రికార్డు స్థాయిలో సరుకుల రవాణా

కృష్ణపట్నం పోర్టులో ప్రస్తుతం జరుగుతున్న మొత్తం సరుకు రవాణా 57.8 మిలియన్ టన్నులు. అసలు దేశంలోనే మొత్తం మేజర్ పోర్టులన్నీ కలిపి గతేడాది చేసిన సరుకు రవాణా 795 మిలియన్ టన్నులు. కానీ అందులో కృష్ణపట్నం పోర్టు ద్వారానే సరుకు రవాణా అధికంగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మూడేళ్ల క్రితం కృష్ణపట్నం పోర్టులో 3.81 కోట్ల టన్నులుగా ఉన్న వార్షిక సరుకు రవాణా.. ప్రస్తుతం 5.78 కోట్ల టన్నులకు పెరిగింది. గతేడాదిలో పరిశీలించినా 4.82 కోట్ల టన్నుల నుంచి 5.78 కోట్ల టన్నులకు చేరి రికార్డు సృష్టించింది. దేశంలో కర్ణాటక, మహారాష్ట్రల నుంచి ఎగుమతులు క్షీణించగా, కృష్ణపట్నం పోర్టు నుంచి ఎగుమతులు పెరిగాయని తెలుస్తోంది.

కృష్ణపట్నం పోర్టు నుంచి సరుకుల రవాణా వివరాలు

సంవత్సరం	కార్గో (టన్నుల్లో)	రాయల్టీ (రూ.కోట్లలో..)
2020-2021	3,81,82,305	46.06
2021-2022	4,01,20,119	54.89
2022-2023	4,82,56,939	72.22
2023-2024 (అంచనా)	5,78,16,997	88.91

దుష్ప్రచారం దుర్మార్గం



రాజకీయంగా ఎదుర్కోలేక నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలోని కృష్ణపట్నం పోర్టుపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం. గతేడాది పోర్టుకు కార్గోల ద్వారా రూ.72 కోట్లు వచ్చింది. ప్రతి ఏడాదీ అభివృద్ధి చెందుతున్న కంటైనర్ల లావాదేవీలు పోర్టులోనే కొనసాగిస్తామని యాజమాన్యం ప్రకటించినా కంటైనర్ టెర్మినల్ తరలిపోతుందంటూ మాజీ మంత్రి సోమిరెడ్డి ప్రచారం చేయడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం. కేవలం డబ్బుల కోసమే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోర్టు యాజమాన్యాన్ని బెదిరిస్తున్నారు. వారు పట్టించుకోకపోవడం వల్లే దుష్ప్రచారం చేస్తున్నారు.

– కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి

అభివృద్ధి చేసి చూపించాం



కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కాకాణి, ఎంపీ ఆదాల, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తదితరులు

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో మెరుగైన సేవలు
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(బారకాసు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో రూ.8.50 కోట్లతో నూతనంగా నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ) భవనాన్ని రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మలతో కలిసి గురువారం మంత్రి ప్రారంభించారు. మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్‌మర్మత్ వారికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని, కళ్లు లేని కబోదులు అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ ప్రాంగణంలో అత్యాధునికంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని నిర్మించామని, ఈ సెంటర్ నగరవాసులకు మెరుగైన సేవలందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంతటి మంచి ఆలోచన చేసిన కమిషనర్ వికాస్‌మర్మత్‌కు అభినందనలు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి నగరంలోని సీసీ కెమెరాల ద్వారా పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సమస్యలను పరిశీలిస్తూ ఆయా విభాగాలను అప్రమత్తం చేసి సమస్యలను పరిష్కరించే అవకాశం కలిగిందన్నారు. నగర ప్రజలకు సమర్థవంతమైన సేవలందిస్తున్న కమిషనర్ ఎప్పటికీ గుర్తుంటారన్నారు. ఎంపీ ఆదాల మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యాధునికంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో పౌర సేవలు మరింత మెరుగుపడనున్నాయని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏ చిన్న సమస్యనైనా వెంటనే పరిష్కరించేలా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మేయర్ స్రవంతి మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి నిధులు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నెల్లూరు నగర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల కృషితోనే ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. కమిషనర్ వికాస్‌మర్మత్ సీసీసీ పనితీరును వివరించారు. 10,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.8.50 కోట్ల వ్యయంతో సీసీసీని నిర్మించామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, పలువురు కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులతోపాటు అదనపు కమిషనర్ శర్మద, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది ఓటే



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

- కలెక్టర్ ఎం.హరినారాయణన్
- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

నెల్లూరు(దర్గామిట్ట): ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నైతిక విలువలతో వినియోగించి దేశ అభివృద్ధికి కృషి చేయాలని, దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది ఓటేనని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాణయన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్‌ఓ లవన్న, ఆర్డీఓ మలోలతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా యువతీ యువకులు తమ ఓటు హక్కును ఉపయోగించి మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఉందని, ఓటు హక్కుతోనే సరైన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లు కేవీ చలమయ్య, జగనన్నాథం, అరుణాచలం తదితరులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. జిల్లాలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు. వీరిలో నుడా వీసీ బాపిరెడ్డి, కందుకూరు మున్సిపల్ కమిషనర్ మనోహర్, కావలి, ముత్తుకూరు తహసీల్దార్లు మాధవరెడ్డి, బాలకృష్ణారెడ్డి, పలువురు బూత్ లెవల్ అధికారులు ఉన్నారు. అనంతరం భారత ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు. విద్యార్థులతో ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నగరంలోని గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నుడా వీసీ బాపిరెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ సుబహాన్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, నెల్లూరురూరల్, అర్బన్ తహసీల్దార్లు నిర్మలానందబాబా, సోమ్లానాయక్, ఎంఈఓ తిరుపాల్, ఎస్ఐసీ డీఐఓ సురేష్, డీటీసీపీఓ దవికుమారి, రెవెన్యూ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంగంలో జరిగిన సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళలు

అతివలకు ఆసరా

‘వైఎస్సార్ ఆసరా’ సంబరాలు జిల్లా వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి. మండలాల్లో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు నమూనా చెక్కులు అందజేస్తున్నారు. నాలుగో విడత నిధులను బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని మహిళలు ఆనందంగా చెబుతున్నారు. గురువారం కూడా సంబరాలు జరిగాయి. – సాక్షి, నెట్‌వర్క్

జగనన్నపై నమ్మకం ఉంది



పొదుపు గ్రూపుల మహిళలకు రుణమాఫీకి సంబంధించి ఇస్తున్న ఆర్థిక సాయం మా కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. చంద్రబాబు మా అప్పులు మాఫీ చేస్తానని చేయలేదు. జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నగదును మా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆయన చెబితే కచ్చితంగా చేస్తారనే నమ్మకం ఉంది.

– తుమ్మలపెంట సురేఖ, పొదుపు మహిళ, జమ్మలపాళెం, జలదంకి మండలం

పాల వ్యాపారం చేస్తున్నా



అంబేడ్కర్ పొదుపు గ్రూపులో సభ్యురాలిగా ఉన్నాను. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ ఆసరా నగదు మాకు ఎంతగానో ఉపయోగపడుతోంది. మూడు విడతల్లో ఆసరా ద్వారా రూ.23,145 అందింది. నాలుగో విడతలో రూ.7,715 నా బ్యాంక్ ఖాతాలో జమైంది. ఇంకా రూ.40 వేలు రుణం పొందాను. రుణం, ఆసరా నగదుతో గేదెలు కొనుగోలు చేసి పాల వ్యాపారం చేస్తున్నా.

– నూలు మంగమ్మ, కోటితీర్థం, చేజర్ల మండలం

మాట నిలబెట్టుకున్న సీఎం



పాదయాత్ర చేసే సమయంలో పొదుపు మహిళలకు అండగా ఉంటానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక మాట నిలబెట్టుకున్నారు. నాలుగు దఫాలుగా మాకు వైఎస్సార్ ఆసరా నగదు అందింది. చిన్న పాటి అంగడి పెట్టుకుని జీవిస్తున్నా. మహిళలందరం జగనన్నకు రుణపడి ఉంటాం.

– గోరంట్ల హరిత, పొదుపు మహిళ, బీకే అగ్రహారం, జలదంకి మండలం

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి : రూ.44 | పండ్లు : రూ.20
సన్నవి : రూ.35

గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం


పోలీసు జాగిలం నుంచి పూలబొకే అందుకుంటున్న ఎస్పీ

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు నగరంలోని పోలీసు కవాతు మైదానం గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబైంది. శుక్రవారం జరిగే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. ముఖ్యఅతిథులు, ప్రజలు కూర్చొనేందుకు వీలుగా సీట్లను ఏర్పాటు చేశారు. గురువారం ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పోలీసు కవాతు మైదానానికి చేరుకుని సిబ్బంది నిర్వహించిన రిహార్సల్స్‌ను పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, ఆపద సమయంలో స్వీయరక్షణ తదితర ప్రదర్శనలను తిలకించారు. వేడుకలకు విచ్చేసే ముఖ్యఅతిథుల గౌరవార్థం ఇచ్చే వందన సమర్పణను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. కవాతును చక్కగా నిర్వహించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్థులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరిని డీఎఫ్ఎండీ ద్వారా తనిఖీ చేసి మైదానంలోకి పంపాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు సీహెచ్ సౌజన్య, శ్రీనివాసరావు, హోంగార్డ్స్ డీఎస్పీ చంద్రమోహన్, ఆర్ఐలు అంకమరావు, శ్రీనివాసరెడ్డి, పాల్‌రాజు, మౌలుద్దీన్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఐ పాల్గొన్నారు.


వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్

ముస్తాబైన కలెక్టరేట్

నెల్లూరు(దర్గామిట్ట): గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్ శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. మహాత్ముని విగ్రహం వద్ద లైటింగ్ ఏర్పాటు చేశారు. కాగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం జేసీ కూర్మనాథ్, డీఆర్వో లవన్న పరిశీలించారు.


ఓపెన్ టాప్ జీప్ నుంచి పరిశీలిస్తున్న ఎస్పీ


గౌరవ వందనం స్వీకరిస్తున్న పోలీసులు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ కూర్మనాథ్

ఎన్నికలకు పోలీస్ శాఖ సన్నద్ధం

- ప్రారంభమైన బైండోవర్ల ప్రక్రియ
- కొనసాగుతున్న బదిలీలు

నెల్లూరు(క్రైమ్): సార్వత్రిక ఎన్నికలకు జిల్లా పోలీసు యంత్రాగం సన్నద్ధమవుతోంది. ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పక్కా ప్రణాళికలతో చర్యలు చేపట్టారు. ఒక సీఐ, ఎస్సై, ముగ్గురు కానిస్టేబుల్స్‌తో ఎలక్షన్ సెల్‌ను ఏర్పాటు చేసి సమగ్ర సమాచారాన్ని తయారు చేస్తున్నారు. గత ఎన్నికల కేసులు, బైండోవర్లు, నగదు, మద్యం, ఇతర వస్తువుల సీజ్, ఆయుధాల డిపాజిట్లు, అల్లర్లు తదితర వివరాలను ఇప్పటికే సేకరించారు. జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల కేసుల్లో ఉన్న వ్యక్తుల బైండోవర్ల ప్రక్రియ కొనసాగుతోంది. వారి కదలికలపై నిశిత నిఘా ఉంచారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకునే క్రమంలో గ్రామాలను సందర్శించి సభలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 400కు పైగా లైసెన్స్‌డ్ ఆయుధాలను స్వాధీనం చేసుకుంటున్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను కట్టడిచేసేందుకు జిల్లా సరిహద్దు ప్రాంతాలతోపాటు, టోల్‌ప్లాజాల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఇప్పటికే ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాకు చెందిన ర్యాంకర్, డైరెక్ట్ ఎస్సైలను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు జరుగుతున్నాయి. వారం లోపు ఈ ప్రక్రియ పూర్తి కానుంది.

మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


మహిళలకు నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సంగం: ‘టీడీపీ ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను మోసం చేసింది. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారు’ అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సంగంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు జరిగాయి. ఎమ్మెల్యే హాజరై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పొదుపు మహిళలతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ముఖ్యమంత్రి అందించిన ఆర్థిక ప్రోత్సాహంతో తమ జీవితాల్లో వచ్చిన మార్పుల గురించి వెల్లడించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు రుణమాఫీ చేస్తామని మాట తప్పిందన్నారు. వైఎస్ జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నూరు శాతం అమలు చేశారన్నారు. పొదుపు మహిళలకు అండగా నిలిచారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇప్పటి వరకు చేయని విధంగా మేనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పారన్నారు. చంద్రబాబు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాడని, అలాంటి వారిని విశ్వసించే పరిస్థితులు లేవన్నారు. సంక్షేమాభివృద్ధికి నిజమైన అర్థం చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను అక్కచెల్లెమ్మలు తీసుకోవాలని కోరారు. అనంతరం సంగం మండలానికి ఆసరా నాలుగో విడతలో మంజూరైన రూ.5.08 కోట్ల నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, కర్నాటి రవీంద్రారెడ్డి, మెట్టుకూరు వాసుదేవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎం.దేవసహాయం, ఎంపీటీసీ ముడి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత ఖర్చుతో క్రీడాకారిణికి వైద్యం


కిమ్స్ వైద్యశాలలో రోహిణి

ఉలవపాడు: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా క్రీడా పోటీల్లో పాల్గొని ఒక్కసారిగా అనారోగ్యానికి గురైన క్రీడాకారిణికి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తన సొంత ఖర్చులతో వైద్యం చేయించారు. వివరాలు.. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలగాయపాళేనికి చెందిన వాయల రోహిణి బుధవారం కందుకూరులో జరిగిన నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొన్నారు. గుడ్లూరుతో కబడ్డీ ఆడుతున్న సమయంలో ఫిట్స్ రావడంతో ఆమె పడిపోయింది. అధికారులు స్థానిక వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి కందుకూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వెంటనే స్పందించారు. అంబులెన్స్‌లో కందుకూరు నుంచి ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులతో ఆయన మాట్లాడి వైద్యసేవలు అందించాలని తెలిపారు. వెంటనే సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ తీయించారు. ఫిట్స్ రావడంతో ఆమె పడిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. అవసరమైన వైద్య పరీక్షలు, మందులకు ఎమ్మెల్యే సాయం చేశారు. గురువారం రోహిణి ఆరోగ్యంగా ఉందని, డిశ్చార్జి చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. అత్యవసర సమయంలో స్పందించి వైద్యం చేయించిన ఎమ్మెల్యేకు రోహిణి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు బీవీఎస్ విద్యార్థిని


పురందేశ్వరిని అభినందిస్తున్న హెచ్ఎం, టీచర్లు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్–19 బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు నెల్లూరు బీవీఎస్ బాలికల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని జి.పురందేశ్వరి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.విజయజ్యోతి తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురందేశ్వరిని సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ డిసెంబర్ 4, 5, 6, తేదీల్లో రైల్వే కోడూరులో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన అండర్–19 బేస్‌బాల్ బాలికల జట్టులో జి.పురందేశ్వరి పాల్గొని ప్రతిభ చూపినట్లు తెలిపారు. ఆమె ఈనెల 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ఒదన్నారు. పీడీలు పి.అజయ్‌కుమార్, రేవతి, ఉపాధ్యాయులు పురందేశ్వరిని అభినందించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 120
లేయర్ (లైవ్)	: 85
బ్రాయిలర్ చికెన్	: 216
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 240
లేయర్ చికెన్	: 145

సాక్షి క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, PULLALACHERUVU BHASKAR S/o. SESHAIAH (Old Name) Resident of D.No.C-84, Ramalayam Street, Hasanapuram Village & Post, A.S. Peta Mandal, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name & My Father's Name as PULLALACHERUVU BHASKAR REDDY S/O. PULLALACHERUVU SESHA REDDY (New Name).

EDUCATION
■ ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు గ్రామీణ నిరుద్యోగ యువతి యువకులకు నాలుగు నెలల కాల వ్యవధిలో కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar Skill Education, Kadapa. Ph: 9063082227, 9966448807 [C-1249531]

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry 9381287629 [T-4858]

REAL ESTATE

BUILDING CONSTRUCTION
■నెల్లూరుటౌన్, మైపాడు రోడ్డు, ప్రశాంతి నగర్‌లో బ్యాంక్‌లకు, కమర్షియల్ అవసరాలకు అనువైన 70 అంకణాల గల ప్లాట్లో మీకు నచ్చిన విధంగా బిల్డింగ్ కట్టించి ఇవ్వబడును. 97041 99826, 94419 55522. [NA-10431]

FLAT FOR SALE
■గోకుల్ ఇన్‌ఫ్రా వారి రత్నం రెసిడెన్సీ, 2&3 BHK ఫ్లాట్స్ ఫర్ సేల్, రెడీ టు మూవ్ ఫ్లాట్స్,AC నగర్, Opp to BCKC కళ్యాణమండపం, నెల్లూరు-2. సెల్ : 7780357587, 7799347777. [NA-10432]

■నెల్లూరు లోని చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా వున్న సుజాత అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో 2 బెడ్ రూం ఫ్లాట్ అమ్మబడును. సంప్రదించండి సెల్: 8696149390. [T-3999]

PLOT FOR SALE
■అపార్టుమెంట్స్ కట్టుకొనుటకు అనుకూలమైన 110 అం॥ స్థలం మైపాడుగేట్ సెంటర్‌కి దగ్గర అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 8309304379. [NA-23083]

■నెల్లూరు ముత్తుకూరు రోడ్డుకి అతి దగ్గరగా నుడా అప్రూవ్ కలిగిన ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 94400 46140, 91214 59131. [NA-23085]

SERVICES

BUSINESS OFFER
■Call centre Service మీ రాజకీయ మరియు వ్యాపార అభివృద్ధి కొరకు సంప్రదించండి. ఫోన్: 8885056571. [H-801655]

■18-28 సం॥ల యువతి యువకులకు,RS 49 K స్వల్ప పెట్టుబడితో కల్‌ఫ్రాంచైజీతో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+లైఫ్ సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ WWI-Hyd. Ph: 9908743603 [HA-2583]

TOURS & TRAVELS
■తే 04.02.24 ది నెల్లూరు నుండి రామేశ్వరం యాత్ర- 5 రో, 12.5.24 కాశీ, ఢిల్లీ, హరిద్వార్ యాత్ర 18 రో. ఉ: కాఫీ, టిఫిన్, భోజన వసతులతో. SVSట్రావెల్స్. 94406 91243. [NA-11623]

WANTED
■Required Experienced GYM Trainer Male / Female. Salary : 20k-30k / Month. Contact : 9346239239. [NA-10435]

■Wanted PRO's. Salary : 20,000+ TA+ Commission. Contact 8499816075, 9966451182. [NA-10434]

■Wanted Female Telecallers. Qualification : 10th, Work from home. Salary 8k to 15. Contact : 93819 69226. [NA-6217]

■Kredas Infra Solutions India Pvt Ltd, Nellore. 1.Civil Engineer : Diploma/ B.Tech, 2.Business Executive: Inter/ Degree. Mobile : 90108 81819. [N-1238079]

■Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary : 10,000 to 12,500. No Targets. Contact Number :91333 13939. [N-1249405]

■Wanted Teachers to Teach Physics for 6th to 9th & Lady P.E.T. Contact: Sri Medha EM School, Pedda Bazar, Nellore. Ph : 93980 19296. [NA-23076]

CHANGE OF NAME
I, SHAIK SHAHENAZ (Old Name) Residents of H.No.4-18-102, I.G.E.C. Complex, Barcas Center, Near Collector office Main Road, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as SHAIK SHAHANAZ (New Name) W/o. SHAIK SHANAWAZ

■Wanted Teachers for Maths and General Science in Primary Sections. Contact: Sage EM School, Kakupalli. Cell : 9110572349, 9392431909. [NA-6212]

■Wanted Tally Accountant's 3no's Above. with Computer Knowledge. Exp : 3 to 5 Years. Sri Durga Foods. Nellore. Contact 98859 51299. [NA-5299]

■LED Light company looking for Sales Executives - 2 NO's in Nellore for details Contact: 7659040542 [G-8191]

■URGENT REQD - AREA SALES MANAGERS (50 positions), YAGILE SOFTWARE SOLUTIONS. PH: 8639659091, 8309371252 [HA-8514]

■ప్రముఖ కంపెనీలో పార్ట్‌టైమ్ మాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీసేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9177736926 [G-8471]

■కలిగిరి టౌన్‌లో CPR DeMART నందు పని చేయుటకు Male & Female స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Qlf : 10th, ఉచిత వసతి సదుపాయం కలదు. సంప్ర: 62817 20162. [N-1189872]

■నెల్లూరులోని మా హోటల్ నందు పని చేయుటకు అనుభవం గల డ్రైవర్, Data Entry Operator (Experience in Tally) కావలెను. వివరములకు సంప్రదించండి:85213 45456. [N-1249404]

■Hormann Doors for Home and Industry నందు పని చేయుటకు అనుభవం గల / అనుభవం లేని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి:9966927628, 9885000842. [N-1249402]

■నెల్లూరుటౌన్ బి.వి.నగర్‌లో (ఫ్యామిలికి) వంట పని చేయుటకు లేడీవంటమనిషి కావలెను. 40సం॥ల లోపు. ఆకర్షణీయమైన జీతం కలదు. బి.వి.నగర్ పరిసర ప్రాంతంవారికి ప్రాధాన్యత.7875854689. [N-1238075]

■నెల్లూరు, పొదలకూరు నందు గల కిసాన్ క్రాఫ్ట్ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్లు (లైసెన్స్‌డ్) మరియు ఆఫీస్‌బాయ్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 89781 36062. [N-1238184]

■TVS Prime Showroom నందు పని చేయుటకు టెలికాలర్స్, వాటర్ వాష్‌బాయ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 77997 89107, 7799789103. [NA-10438]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి/యువకులు & నైట్ డ్యూటీ యువకులు కావలెను. వివరాలకు సంప్ర: 95501 89885. [NA-6215]

■HDFC Bank Group నందు (Salary) పని చేయుటకు ఉద్యోగ – ఉపాధి అవకాశములు కొరకు మండలాల వారిగా (M/F) కావలెను. (పార్ట్/ఫుల్ టైం). సంప్ర: 96768 64933. [NA-6216]

■నెల్లూరులో SVS Supranavi Edu. Services కి అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. Qlf: Any Degree / B.Tech / MBA. జీతం : 10K. సంప్రదించండి: 8019333933, 9299000033. [NA-10433]

■వర్క్ ఫ్రం హోమ్ జాబ్స్, ల్యాప్‌టాప్ ఉండాలి. M/F. హిందీ, ఇంగ్లీష్ నాలెడ్జి కలిగిన టెలికాలర్స్ కావలెను. వయస్సుతో నిమిత్తం లేదు. Vasus జాబ్స్, నెల్లూరు. సంప్రదించండి: 7799966708. [NA-10437]

■నెల్లూరు జిల్లాలో లస్సీ షాప్ కంపెనీ అవుట్‌లెట్ నందు పని చేయుటకు మేనేజర్స్ కావలెను. టైం:10.30AM -11.00PM. జీతం: 18K-25K. సంప్రదించండి: 84998 65886. [NA-6209]

■దర్గామిట్ట MG మాల్ ప్రక్కన 1200Sft కలిగిన బిల్డింగ్ మొత్తం కాని/విడివిడిగా కాని ఆఫీసులకు, గోడౌన్లకు అద్దెకు ఇవ్వబడును. Well Furnished Rooms. సంప్ర:81065 84618. [NA-23068]

■సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12గం॥ల డ్యూటీ. జీతం: 12,000/–. 45సం॥ల లోపు వయస్సు ఉండాలి. వివరములకు సంప్రదించండి: 72880 04466, 72880 04477. [NA-11631]

■లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వేదాయపాళెం, నెల్లూరు. Qlf : B.Com, B.Tech, Any Degree,MS-Office,English Must కావలెను. సంప్రదించండి:7288004466, 7288004477. [NA-11632]

CHANGE OF NAME
I, SHAIK SHANWAZ (Old Name) Residents of H.No.4-18-102, I.G.E.C. Complex, Barcas Center, Near Collector office Main Road, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as SHAIK SHANAWAZ (New Name) S/o.SHAIK KHAJA HUSSAIN.

■విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు నర్సులు(ANM, GNM, Experience, Training), PRO కావలెను. నేరుగా సంప్రదించవలెను. సెల్: 99894 33567. [NA-11633]

■నెల్లూరు టౌన్ ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు డ్యూటీ డాక్టర్లు-2,సాఫ్ట్‌వేర్ డెవలపర్స్ -2 కావలెను.కామాక్షి కన్సల్టెన్సీ సర్వీసెస్ బాలాజీ నగర్, నెల్లూరు. 93461 64219, 88976 17169. [NA-1748]

PASSPORT LOST
I, KORSIPATI SRAVANTHI, W/o. LAKKA VISHAL, Residing of Flat No. 301, Sneha Sadan Apartment, KM Palem, Near Silver Oaks School, Parthasarathi Nagar, Chintha Reddy Palem, Nellore Rural, Nellore-524003, SPSR Nellore Dt, AP. I have lost my original Passport bearing No. G3551074, at Narayana Medical College xerox center by bike tank cover on 12-01-2024. If anyone found Please inform at the above address.

■డిగ్రీ పూర్తిచేసిన వారికి ప్రముఖ కంపెనీ నందు గొప్ప అవకాశం. Part Time/Full Time. పూర్తి వివరములకు ✆ 81063 65865, 99898 93754 [B-1395]

■రాజపాళెం (ఓజిలి సర్కిల్) నందు ప్రైII కంపెనీలో సెక్యూరిటీ గార్డ్సు, సూపర్‌వైజర్లు కావలెను. జీ॥ 10 to 15 వేల రూం+భోజనం, రాజ్ సెక్యూరిటీ, దేవిరెడ్డి, రాజమండ్రి. ✆ : 93922 69369 & 63032 24090 [R-320]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించండి. వాట్సాప్ చేయండి. సంప్ర: 9573633520, 9059633520. [M-1167505]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/– సంపాదించండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1233755]

■కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 – 40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 9014885406 [HA-1135]

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్సును చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024 / 9640400073 [HA-1109]

■Raza Hindustan Nidhi Limited నందు మార్కెటింగ్ చేయుటకు మండలాల వారీగా బిజినెస్ డెవలప్‌మెంట్ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. సంప్రదించండి :7981046223,9177235560, 9032084979. [N-1238180]

■క్యాషియర్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ కీపర్, స్టాల్ ప్యాకింగ్ చేయువారు, సప్లయర్స్, టిఫిన్ మాస్టర్, క్లీనర్స్ కావలెను. శ్రీ దుర్గా హోటల్, ఆత్మకూరు బస్టాండ్ దగ్గర, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. సంప్ర: 6281149688, 9543758005. [NA-5298]

■నెల్లూరులో ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ తరపున పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (రూ. 12,000),ఫీల్డ్ ఆఫీసర్స్ (రూ.20,000) కావలెను. 12 గం. డ్యూటీ, Q: 10thఆపైన, వ.50 సం.లోపు, అనుభవం ఉండవలెను. ✆ 7680 84 8899 [T-4869]

■సూళ్లూరుపేట ప్రముఖ కాఫీ పరిశ్రమ నందు ప్యాకింగ్ లో పనిచేయుటకు 35సం.లోపు గల ఆడవారు కావలెను. హౌస్ కీపింగ్ లో పని చేయుటకు ఆడ/మగవారు, ఆఫీస్ బాయ్స్ కావలెను. 81427 61777, 92980 11777 [B-1255239]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.